తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 197 | ఆదివారం 08 –12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in



## యాదాద్రి పవర్ ప్లాంట్ వెలుగులు

# యూనిట్ -2జాతికి అంకితం చేసిన సీఎం

- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ జాతికి అంకితం
- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్-2 ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- యూనిట్-2లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, దామోదర రాజనర్సింహ

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండో యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. థర్మల్ స్టేషన్‌లోని పైలాన్‌ను ముఖ్యమంత్రి తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. యాదాద్రి థర్మల్ స్టేషన్‌లోని 800 మెగావాట్ల రెండో యూనిట్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి పూజలు నిర్వహించారు. పవర్ ప్లాంట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను సీఎం, మంత్రులు తిలకించారు. నల్గొండ జిల్లాలోని దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో మొత్తంగా 5 యూనిట్లు ఉన్నాయి. ఒక్కో యూనిట్ సామర్థ్యం 800 మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. ఇందులో ఇప్పటికే మొదటి యూనిట్ గతంలో ప్రారంభం కాగా, ఇవాళ రెండో యూనిట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 72 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్తు ఉత్పత్తి కొనసాగిన అనంతరం యూనిట్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. ఈ ప్లాంట్ నుంచి త్వరలోనే 1600 మెగావాట్ల విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానం కానుంది.



## ప్రజాపాలనా విజయోత్సవాలకు గవర్నర్, కేసీఆర్, కిషన్ రెడ్డికి ఆహ్వానం

- ప్రజాపాలనా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పలువురికి ఆహ్వానం
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆహ్వానం

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. ప్రజాపాలనా విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్ రాజ్‌భవన్‌లో గవర్నర జిష్ణుదేవ్ వర్మను, దిల్‌కుషా అతిథిగృహంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి ప్రజాపాలనా విజయోత్సవాలకు రావాల్సిందిగా

మిగతా 2లో

## రాష్ట్ర వ్యాప్తంగా 1,368 కేంద్రాల్లో గ్రూప్2 పరీక్ష

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

ఈనెల 15, 16 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 1,368 కేంద్రాల్లో గ్రూప్2 పరీక్షలు నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. 9వ తేదీ నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఉదయం, మధ్యాహ్నం మొత్తం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. మధ్యాహ్నం




పరీక్షకు 1.30నుంచి 2.30గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు.

## అరెస్టు చేస్తే చచ్చిపోతా..

### కౌశిక్ రెడ్డిపై మరో కేసు..!



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

బీఆర్ఎస్ పాడి కౌశిక్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో మరో కేసు నమోదైంది. 3 రోజుల క్రితం ఆయన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో హల్చల్ చేశారు. దీంతో ఆయనపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసేందుకు పోలీసులు ఆయన ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో కూడా అరెస్ట్ చేస్తే చచ్చిపోతానని డ్రామా క్రియేట్ చేసి పోలీసులను బెదిరించారు. దీంతో ఆయనపై రెండో కేసు నమోదు చేశారు గచ్చిబౌలీ పోలీసులు.

బీఆర్ఎస్ పాడి కౌశిక్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో మరో కేసు నమోదైంది. 3 రోజుల క్రితం ఆయన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో హల్చల్ చేశారు. దీంతో ఆయనపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసేందుకు పోలీసులు ఆయన ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో కూడా అరెస్ట్ చేస్తే చచ్చిపోతానని డ్రామా క్రియేట్ చేసి పోలీసులను బెదిరించారు. దీంతో ఆయనపై రెండో కేసు నమోదు చేశారు గచ్చిబౌలీ పోలీసులు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం. బంజారాహిల్స్ పీఎస్ లో

మిగతా 2లో

## గాంధీ భవన్ వెలవెల.. తెలంగాణ భవన్ కళకళ..


- తెలంగాణ భవన్‌లో శనివారం నమ్మి నానబోస్తే.. షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శన
- కాంగ్రెస్ ఏడాది పాలనపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో షార్ట్ ఫిల్మ్
- షార్ట్ ఫిల్మ్‌ను తిలకించిన కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. ఈ ఫిల్మ్‌ను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించారు.

మిగతా 2లో



## తెలంగాణతల్లి రూపం మార్చడంపై హైకోర్టులో పిటిషన్

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

సచివాలయంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది. విగ్రహ ప్రతిష్ఠ నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జూలూరు గౌరీశంకర్ పిటిషన్ దాఖలు చేశారు. విగ్రహం రూపం మార్చడం వల్ల ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. గౌరీ శంకర్ దాఖలు చేసిన పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్న విషయం తెలిసిందే.



## ఇండియా కూటమికి తీవ్ర విభేదాలు..

- కాంగ్రెస్‌ని వ్యతిరేకిస్తున్న మిత్రపక్షాలు..
- మమతా బెనర్జీకి నాయకత్వం అప్పచెప్పాలని డిమాండ్..
- ఒక్కొక్కరిగా చేజారిపోతున్న పార్టీలు..

మిగతా 2లో



## రేవంత్ రెడ్డి.. నిన్ను విడిచే పెట్టే పరిస్థితి లేదు..

- బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు]

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

బీజేపీ కొట్లాడితే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని కేంద్ర హోం శాఖ సహాయ

మిగతా 2లో

## మహబూబ్‌నగర్‌లో మరోసారి కంపించిన భూమి..

- మహబూబ్‌నగర్‌లో మరోసారి కంపించిన భూమి..
- రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 3.0గా నమోదు..
- కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూ ప్రకంపనలు..

మిగతా 2లో





# అరెస్టు చేస్తే చచ్చిపోతా..
# కౌశిక్ రెడ్డిపై మరో కేసు..!

మొదటి పేజీ తరువాయి

తన విధులకు ఆటంకం కలిగిస్తున్నారంటూ సీఐ రాఘవేంద్ర కంప్లయింట్ చేశారు. దీంతో కౌశిక్ రెడ్డితో పాటు ఆయన 20 మంది అనుచరులపై కేసు నమోదయ్యింది. గురువారం ఉదయం కొండాపూర్ లోని కౌశిక్ రెడ్డి ఇంటికి చేరుకున్న పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. అక్కడి నుంచి బంజారాహిల్స్ పీఎస్ కు తరలించారు. అంతకు ముందు మాజీ మంత్రి హరీష్ రావ్, జగదీశ్ రెడ్డితో పాటు.. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు కౌశిక్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు. కౌశ్‌రెడ్డి ఇంట్లోకి వెళ్లేందుకు హరీష్ ప్రయత్నించగా.. ఆయన్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్కడి నుంచి గచ్చిబౌలీ పీఎస్ కి తరలించారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.

అయితే నిన్న బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ MLA కౌశిక్ రెడ్డి నానా హంగామా చేశారు. ఓ ఫిర్యాదు చేయడం కోసం బంజారాహిల్స్ PSకు వెళ్లారు కౌశిక్ రెడ్డి.. ఇదే టైంలో సీఐకి అర్జెంట్ పని ఏర్పడ్డంతో బయటకు వెళ్తేందుకు యత్నించారు. తన కంప్లైంట్ తీసుకోవాలంటూ పోలీసులను ఫోర్స్ చేశారు కౌశిక్ రెడ్డి. కారులో బయటకెళ్తున్న CI ని తన అనుచరుల సాయంతో అడ్డుకున్నారు కౌశిక్ రెడ్డి. బయటకు వెళ్తున్న సీఐ మళ్లీ వెనక్కి వచ్చి వీరి కంప్లైంట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐతో చాలా సేపు కౌశిక్ రెడ్డి తీవ్ర వాగ్వాదానికి దిగారు. దీంతో కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకున్నారు పోలీసులు.

కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే అనుకుంటున్నాడా.. రౌడీ అనుకుంటున్నాడా.. అని ప్రశ్నించారు కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్. కేసీఆర్ ఫ్యామిలీ చేతిలో పావుగా మారాడని విమర్శించారు. చిల్లర రాజకీయాలు మంచివి కావని హితవు పలికారు. MLA అనే అహంకారం నెత్తికెక్కితే కౌశిక్ రెడ్డిలా తయారవుతారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సెటైర్లు వేశారు. తాను సోషల్ మీడియా స్టార్ అవ్వాలని అత్యుత్సాహం ప్రదర్శించారని విమర్శించారు. సొంత పార్టీకి మోసం చేసిన వ్యక్తి కౌశిక్ రెడ్డి అంటూ.. బీఆర్ఎస్ నేతలను ఉతికి ఆరేశారు బల్మూరి.రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందనీ. ఒక ఎమ్మెల్యే అన్న కనీస మర్యాద కూడా లేకుండా.. కౌశిక్ రెడ్డి హక్కులను హరించడం ఎంత మాత్రం తగదని అన్నారు ఎమ్మెల్సీ కవిత. కౌశిక్ రెడ్డిపై 57,126 (2) 132 ,224,333,351(3).. సెక్షన్లతో పాటు.. 191(2) R/W 190 R/W 3 (5) సెక్షన్స్ ప్రకారం కూడా కేసు నమోదు చేశారు పోలీసులు. ఫిర్యాదు చేసేందుకు వస్తే తమపైనే కేసు పెట్టారంటున్నారు బీఆర్ఎస్ నేతలు. కోర్టులో రిమాండ్‌ను చాలెంజ్ చేస్తామంటున్నారు కారు పార్టీ లీడర్లు.



# ప్రజాపాలనా విజయోత్సవాలకు గవర్నర్, కేసీఆర్, కిషన్ రెడ్డికి ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి

ఆహ్వానపత్రాలను అందజేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో మంత్రి సమావేశమయ్యారు. గంట 15 నిమిషాల పాటు మాజీ సీఎం కేసీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య సమావేశం సాగింది. కేసీఆర్‌తో కలిసి మంత్రి లంచ్ చేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్రజాపాలన వేడుకకి రావాలని ప్రభుత్వం తరపున కేసీఆర్‌కు మంత్రి పొన్నం, ప్రోటోకాల్ అధికారులు ఆహ్వానం అందించారు. మంత్రి వెంట అధికారులు, రాజ్యసభ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం మాజీ సీఎం కేసీఆర్‌ను తెలంగాణ ప్రభుత్వం తరపున తాను, ప్రోటోకాల్ అధికారులు వచ్చామని తెలిపారు. తెలంగాణలో అందరిని గౌరవించాలి అనేది మా పార్టీ తీసుకున్న నిర్ణయమన్నారు. లంచ్ టైంలో వచ్చాము కాబట్టి కేసీఆర్ లంచ్ చేయమంటే చేశామన్నారు. ఈ భేటీలో ఎటువంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదన్నారు. మేము అందరిని ఆహ్వానిస్తున్నాం కేసీఆర్ వస్తారా..? రారా..? అన్న నిర్ణయం పార్టీలో చర్చించి తీసుకుంటారననారు. వస్తారా.. రారా.. అనేది కేసీఆర్ ఇష్టమని మంత్రి స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన నిర్మాత దిల్ రాజు

- **జుబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో కలిసిన దిల్ రాజు**
- **టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమితులైన దిల్ రాజు**
- **సీఎంకు కృతజ్ఞతలు**

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాలీవుడ్ సినీ నిర్మాత దిల్ రాజు కలిశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల రేవంత్ రెడ్డి నివాసంలో కలిశారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దిల్ రాజును ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన దిల్ రాజు... తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన సోదరుడు శిరీష్‌తో కలిసి దిల్ రాజు తెలంగాణ సీఎం నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా సినిమా పరిశ్రమ అభివృద్ధి గురించి వారి మధ్య చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి... దిల్ రాజుకు శాలువా కప్పి అభినందించారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దిల్ రాజును నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. 2003లో దిల్ సినిమాకు దిల్ రాజు తొలిసారి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా ఘన విజయం సాధించడంతో ఆయన పేరు దిల్ రాజుగా మారింది. ప్రస్తుతం ఆయన మూడు సినిమాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.


# గాంధీ భవన్ వెలవెల..
# తెలంగాణ భవన్ కళకళ..

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ప్రముఖ బీఆర్ఎస్ నేతలు హాజరై ఫిల్మ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, గాంధీభవన్ వెలవెలబోతుండగా, తెలంగాణ భవన్ రోజూ సందడిగా ఉండటం విశేషమని తెలిపారు. వచ్చే ఏప్రిల్‌తో బీఆర్ఎస్ పార్టీ స్థాపనకు 25 ఏళ్లు పూర్తవుతాయని, గత ఏడాది పార్టీకి అత్యంత కఠినమైన సమయమని వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ప్రజలు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీని ఆశ్చర్యకరంగా ఓడించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఐదు నెలలు ఉండడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని అన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోవడం , పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల్లో విజయాలు సాధించలేకపోవడం వంటి విషయాలను కేటీఆర్ ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సంవత్సరంలోనే వ్యతిరేకత పెరుగుతోందని, రైతుల సమస్యలను ఢిల్లీ వరకు తీసుకెళ్లిన విషయాన్ని వెల్లడించారు. అలాగే, పెండింగ్ బిల్లులపై మాజీ సర్పంచులు, ఆశా వర్కర్లు తమ డిమాండ్లు ఉంచుతున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యలపై పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అధికారం కోల్పోయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ పోరాట తత్వం కోల్పోలేదని, ప్రజల మద్దతు ఇంకా తమ పార్టీకి ఉందని నమ్మకం వ్యక్తం చేశారు.



# మహబూబ్‌నగర్‌లో మరోసారి కంపించిన భూమి..

- **మహబూబ్‌నగర్‌లో మరోసారి కంపించిన భూమి..**
- **రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 3.0గా నమోదు..**
- **కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూ ప్రకంపనలు..**

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

తెలంగాణలో ఈరోజు మరోసారి భూకంపం సంభవించింది. శనివారం మధ్యాహ్నం మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలం దాసరిపల్లి కేంద్రంగా పలుచోట్ల భూమి కంపించింది. భూగర్భంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ అధికారులు తెలిపారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైంది. అయితే ఈ భూకంపంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే సరిగ్గా మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం సంభవించగా, రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైంది. దాదాపు 20 ఏళ్ల తర్వాత తెలంగాణలో ఒక్కసారిగా భూకంపం సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. తొలుత ములుగు జిల్లాలోని మేడారం, మారేడుపాక, బోర్లగూడెం మధ్య ప్రాంతంలో ప్రకంపనలు నమోదయ్యాయి. భూగర్భంలో 40 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ అధికారులు తెలిపారు.



# రేవంత్ రెడ్డి.. నిన్ను విడిచే పెట్టే పరిస్థితి లేదు..

మొదటి పేజీ తరువాయి

మంత్రి బండి సంజయ్ అన్నారు. సనాతన ధర్మం గురించి, రైతుల గురించి, మహిళల గురించి రేవంత్ రెడ్డి పోరాటం చేశారా.. ఓటుకు నోటు కేసు అయింది, దానికే ఆయన జైలుకు పోయారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు కార్యకర్తలు లేరని.. ఆ పార్టీ నేత ఫాంహౌస్‌లో పడుకున్నారన్నారు. రేవంత్ రెడ్డిని సీఎంగా గుర్తించే పరిస్థితి లో తెలంగాణ ప్రజలు లేరన్నారు. రేవంత్ రెడ్డి నిన్ను విడిచే పెట్టే పరిస్థితి లేదన్నారు. సంక్రాంతి మీకు డెడ్ లైన్ రేవంత్ రెడ్డి అంటూ.. మీ నేతలను రోడ్లమీద తిరగనియ్యమని బండి సంజయ్ అన్నారు.ఉద్యోగాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో ఇచ్చావా.. ఉద్యోగాలు తీసేసిన మూర్ఖుడు రేవంత్ రెడ్డి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అర్బన్ నక్సల్‌స్‌కి రేవంత్ రెడ్డి తొత్తుగా మారారని.. వారి చేతిలో కీలు బొమ్మగా మారారని ఆరోపించారు. కేబినెట్‌లో కూడా అర్బన్ నక్సల్స్ భావజాలం ఉన్న వారు ఉన్నారని ఆరోపణలు చేశారు. భాగ్యనగర్‌ను బంగ్లాదేశ్‌గా మార్చే కుట్ర కాంగ్రెస్ చేస్తుందన్నారు. భాగ్యనగర్‌ను బంగ్లాదేశ్ కానివ్వమన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గ్రేటర్ ప్రజలు పగ తీర్చుకుంటారన్నారు. జీహెచ్‌ఎంసీని కైవసం చేసుకుంటామని... బీజేపీతోనే గ్రేటర్ అభివృద్ధి అంటూ బండి సంజయ్ అన్నారు.



# ఇండియా కూటమికి తీవ్ర విభేదాలు..

- **కాంగ్రెస్‌ని వ్యతిరేకిస్తున్న మిత్రపక్షాలు..**
- **మమతా బెనర్జీకి నాయకత్వం అప్పచెప్పాలని డిమాండ్..**
- **ఒక్కొక్కరిగా చేజారిపోతున్న పార్టీలు..**

**తెలంగాణ ముచ్చట్లు, ఢీల్లీ**

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఒకింత బీజేపీని అడ్డుకోగలిగింది . కానీ, అధికారంలోకి రాకుండా ఆపలేకుండా పోయింది. కూటమిగా బీజేపీ వ్యతిరేక పక్షాలు కాస్త సక్సెస్ అయినట్లే కనిపించింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 10 ఏళ్ల తర్వాత ప్రతిపక్ష హోదా దక్కించుకోవడం ఊరటనిచ్చే అంశం. కాంగ్రెస్ గత వైభవాన్ని దక్కించుకుంటుందని అంతా రాజకీయ విశ్లేషకులు, మీడియా కథనాలు అంచనా వేశాయి. తీరా.. షరా మమూలే అన్న రీతిలో కాంగ్రెస్ పరాజయాలు కంటిన్యూ అవుతున్నాయి. కాంగ్రెస్ తో పాటు దాని మిత్రపక్షాలు కూడా ఘోర పరాజయాలను మూటకట్టుకున్నాయి.హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు అంతా కాంగ్రెస్‌దే అనుకున్నారు. తీరా ఫలితాలు మాత్రం భిన్నంగా వచ్చాయి. వారి ఓవర్ కాన్ఫిడెన్స్ వారిని ముంచిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బీజేపీ మూడోసారి ఘన విజయం సాధించింది. ఇక మహారాష్ట్ర ఎన్నికల్లో అయితే, మేజర్ పార్ట్‌నర్‌గా ఉన్న కాంగ్రెస్ సత్తా చాటలేకపోయింది. 288 స్థానాలు ఉన్న అసెంబ్లీలో 233 స్థానాలను బీజేపీ కూటమి గెలుచుకుంది. కాంగ్రెస్ 100కి పైగా స్థానాల్లో పోటీ చేసినా కేవలం 16 స్థానాలకు మాత్రమే సంపాదించింది. ఇక జార్ఖండ్ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచినప్పటికీ, అది పూర్తిగా జార్ఖండ్ ముక్తి మోర్చా(జేఎంఎం), సీఎం హేమంత్ సొరెన్ ఖతాల్లో పడిపోయింది. కాంగ్రెస్ సొంత బలం కన్నా జేఎంఎం బలంలోనే గెలిచిందనేది సత్యం. ఎన్నికల్లో మేజర్ పార్టీగా ఉండీ, దానికి తగ్గట్లుగా ఫలితాలు ఉండకపోవడంపై ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు కాంగ్రెస్‌ని విమర్శిస్తున్నాయి.

**ఇండియా కూటమిలో బీటలు..**

ఈ నేపథ్యంలోనే ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ పనితనంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కొక్కరుగా మిత్రపక్షాలు 'హ్యాండ్' ఇస్తున్నాయి. ఇండియా కూటమి నేతృత్వాన్ని మమతా బెనర్జీ తీసుకోవాలనే ఒక వాదన వినిపిస్తోంది. ఇందుకు తాను సిద్ధమని ఆమె ఇప్పటికే ప్రకటించింది. సమాజ్‌వాదీ, ఉద్ధవ్ ఠాక్రే శివసేన, ఆర్జేడీ, ఎన్సీపీ శరద్ పవార్, తృణమూల్ కాంగ్రెస్, ఆప్ ఇలా ప్రతీ పార్టీ కూడా కాంగ్రెస్ నాయకత్వాన్ని, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ మాత్రం ఈ పరిణామాలను వ్యతిరేకిస్తూనే ఉంది.

**పార్టీల అభిప్రాయాలు ఏంటి..?**

తేజస్వీ యాదవ్ పార్టీ ఆర్జేడీ కూడా ఇండియా కూటమిలో తన అభిప్రాయాన్ని చెప్పింది. కూటమిని నడిపించే చొరవ లాలూ ప్రసాద్ యాదవ్‌కి ఉందని ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ తెలిపారు. ఇండియా కూటమి రూపశిల్పి లాలూ అని చెప్పారు.

**సమాజ్‌వాదీ పార్టీ:**

సమాజ్ వాదీ పార్టీ ఇప్పటికే కాంగ్రెస్ తీరుపై గుర్రుగా ఉంది. ఇండియా కూటమిని నడిపించే సమర్థవంతమైన వ్యక్తి మమతా బెనర్జీ అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది.

**సీపీఐ:**

కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల మాట విని ఉంటే, ఈ రోజు వేరే ఫలితాలు వచ్చేవని చెప్పారు.

**ఎన్సీపీ శరద్ పవార్:**

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటనపై సుప్రియా సూలే మాట్లాడారు. మమతా బెనర్జీ ఇండియా కూటమిలో అంతర్భాగం. ఆమె దేశంలో గొప్ప నాయకురాలు. ఆమె నాయకత్వం వహించాలనుకుంటే వారికి మద్దతు ఇస్తాం.

**శివసేన-ఠాక్రే:**

మమతా అభిప్రాయం మాకు తెలుసు. ఆమె కూటమిలో ప్రధాన భాగస్వామి కావాలని మేము కోరుకుంటున్నాము. త్వరలో ఆమెని కలవడానికి కోల్‌కతా వెళ్తామని సంజయ్ రౌత్ చెప్పారు.

**ఆప్:**

ఆప్ ఇప్పటికే కాంగ్రెస్‌తో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తోంది. వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని స్పష్టం చేసింది.

### కాంగ్రెస్ ఏం చెబుతోంది..?

**కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ మమతా నాయకత్వాన్ని వ్యతిరేకించారు. నాయకత్వం అనేది కూటమి ద్వారా నిర్ణయించబడుతుంది. కూటమిలో ఏ నిర్ణయమైనా ఏకగ్రీవంగా తీసుకోబడుతుంది. ఏ ఒక్క పార్టీ నిర్ణయం కాదు. కూటమిలో 17-18 పార్టీలు ఉన్నాయి. ఏ నిర్ణయమైనా ఏకాభిప్రాయంతోనే తీసుకుంటారు.**

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# రాజన్న కోడెల వివాదంపై స్పందించిన మంత్రి సురేఖ

- రాజన్న ఆలయంలో కోడెల విక్రయం వార్తలపై స్పందించిన మంత్రి కొండా సురేఖ
- ఆ వార్తల్లో నిజం లేదని కొట్టిపారేసిన మంత్రి
- ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారం చేస్తున్నారని మండిపాటు.



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా కొండా సురేఖ తేల్చి చెప్పారు. ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారమవుతున్న తప్పుడు వార్తలను మంత్రి సురేఖ ఖండించారు.గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మేలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్‌గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు.

ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం ఉంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సీసీ ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాలపై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది అని మంత్రి అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వార్తలు వట్టి పుకార్లను మంత్రి సురేఖ కొట్టి పారేశారు.

సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించమని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగులున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



## తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యం: జేపీ నడ్డా

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. 13 రాష్ట్రాల్లో భాజపా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి పాలిస్తోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో అత్యధిక సీట్లతో విపక్షంలో ఉన్నాం.. ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా గెలుస్తుందన్నారు. మహారాష్ట్రలోనూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన భాజపా బహిరంగ సభలో నడ్డా ప్రసంగించారు.‘‘కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోంది. ప్రాంతీయ పార్టీలపై ఆధారపడిన పార్టీ కాంగ్రెస్. భాజపాతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గెలవలేదు. రేవంత్ ప్రభుత్వం ఏడాది పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇస్తామని మోసం చేసింది. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. రూ. 15వేల రైతు భరోసా ఇవ్వలేదు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని మాట తప్పింది. ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తామని ఇవ్వలేదు. షాదీ ముబారక్ ద్వారా రూ.లక్ష నగదు, తులం బంగారం ఇస్తమని దగా చేసింది’’ అని విమర్శించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు సభలో పాల్గొన్నారు.



## రేవంత్ అన్నకి హృదయ పూర్వక అభినందనలు: వైఎస్ షర్మిల

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అదే విధంగా డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కూడా ఘనంగా చేపట్టనున్నారు. విగ్రహ నమూనాను ప్రభుత్వం విడుదల చేసింది. డిసెంబర్ 9న సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నిండైన రూపంతో కనిపిస్తోంది. ఆకుపచ్చ చీర, చేతిలో వరి, జొన్న, మొక్కజొన్న, సజ్జ కంకులు ఉన్నాయి. పాదపీటంపై ఉద్యమ చిహ్నంగా పిడికిళ్లు కనిపిస్తున్నాయి.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు తెలంగాణ మంత్రులు. ఇందులో భాగంగా మాజీ సీఎం కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ సలహాదారుల వేణుగోపాల్ కేసీఆర్ కు ఆహ్వానం పలికారు. ప్రజా పాలన విజయోత్సవ వేడుకల్లో పాల్గొనాలని, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కూడా పాలు పంచుకోవాలని కోరారు. ఇప్పటికే తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను కలిసి వేడుకల్లో పాల్గొనాలని మంత్రి పొన్నం ఆహ్వానించారు.

ఈ తరుణంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహచర మంత్రులు, ఎమ్మెల్యేలకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు వైఎస్ షర్మిల. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ, సంక్షేమ, అభివృద్ధి రాజ్యంగా, తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగడం అభినందనీయం అన్నారు. కాంగ్రెస్ తోనే రాష్ట్రాల అభివృద్ధి. హస్తమే దేశానికి అభయహస్తం అని తన ఎక్స్ లో ట్వీట్ చేశారు.కాగా వైఎస్ షర్మిల మరో ట్వీట్‌లో మాజీ మంత్రి జగన్ ను తీవ్రంగా విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రేషన్ బియ్యం అక్రమాలపై APCC చీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. విచారణకు స్పెషల్ సిట్ వేయడం సంతోషమంటూ ఆమె ట్వీట్ చేశారు. సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన 17వందల 50 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడని షర్మిల ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్ పై ఎందుకు పెట్టలేక పోతున్నారనీ ఆమె ప్రశ్నించారు. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా అన్న షర్మిల.. మాజీ ముఖ్యమంత్రి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే, నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత మీది కాదా అని ప్రశ్నించారు. మీరు కూడా అదానీకి అమ్ముడుపోయారా? తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? అని ట్వీట్ లో పేర్కొన్నారు. నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఉండేందుకు అదానీ మీకు ఎంత లంచాలు ఆఫర్ చేశారంటూ షర్మిల ప్రశ్నించారు.

టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా.. సెకీతో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని..టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆరోపణలు చేశారు. గుజరాత్ లో రూపాయి 99 పైసలు దొరికే సోలార్ విద్యుత్‌ను. రాష్ట్ర ప్రభుత్వం 2 రూపాయల 49 పైసలకు ఎలా కొన్నారని ప్రశ్నించారు.

## గాడి తప్పిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం..

- కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో భూమి కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు
- కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తాం
- తెలంగాణలో 80శాతం 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో భూమి కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది పూర్తి అయిందన్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. మెగా టెక్స్‌టైల్ పార్క్ ఆవరణలో పెద్ద సంఖ్యలో మొక్కలు పెంచుతామన్నారు. తెలంగాణలో 80శాతం 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని చెప్పారు. ఈ విషయాలు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీని రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటోందన్నారు. గాడి తప్పిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలను పెంచామన్నారు. ప్రతిపక్షాలు కావాలని రాజకీయ లబ్ధి కోసం విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. వరికి క్వింటాల్‌కు 500 బోనస్ ఇస్తున్నామన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వరంగల్ జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంచుతామని చెప్పారు.బీఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదన్నారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గంలో 3,500 ఇళ్లు కేటాయిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

## ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు: డిప్యూటీ సీఎం భట్టి



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.

సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.



## సిరియా కల్లోలం.. రాజధాని శివార్లకు తిరుగుబాటుదారులు!

**తెలంగాణ ముచ్చట్లు, సిరియా:**

సిరియా లో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. సాయుధ తిరుగుబాటుదారులు వేగంగా ఒక్కో నగరాన్ని ఆక్రమిస్తున్నారు. ఈ క్రమంలోనే దేశ రాజధాని డమాస్కస్ శివారు ప్రాంతాలకు చేరుకున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మరోవైపు.. దేశాధ్యక్షుడు బషర్ అల్‌అసద్ రాజధానిని వీడినట్లు వస్తున్న ఊహాగానాలను అధ్యక్ష కార్యాలయం కొట్టిపారేసింది. ఆయన డమాస్కస్‌ను వీడేందుకు లేదా వేరే దేశం వెళ్లేందుకు యత్నిస్తున్నారని వదంతులు వ్యాప్తి చెందుతున్నాయని తెలిపింది. ఆయన రాజధానిలోనే ఉన్నట్లు స్పష్టం చేసింది.దక్షిణ సిరియాలోని దారా, స్వీడియా తదితర ప్రాంతాల నుంచి సిరియా సైన్యాలు శనివారం వైదొలగడంతో.. అవి తిరుగుబాటుదారుల వశమయ్యాయి. డమాస్కస్ శివారు ప్రాంతాలైన మదామియా, జరామానా, దరాయాల్లో తిరుగుబాటుదారుల కదలికలు కనిపిస్తున్నాయని బ్రిటన్‌కు చెందిన ‘సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్’ తెలిపింది. తూర్పు సిరియా నుంచి డమాస్కస్ శివారు ప్రాంతమైన హరస్తా దిశగానూ మరికొంతమంది సాగుతున్నట్లు పేర్కొంది. రాజధానిని చుట్టుముట్టడం ద్వారా ఆపరేషన్ చివరి దశను ప్రారంభించినట్లు ‘హయాత్ తహరీర్ అల్ షమ్’ (హెచ్‌టీఎస్) నేతృత్వంలోని తిరుగుబాటుదళాల ప్రతినిధి హసన్ అబ్దుల్ ఘనీ ప్రకటించారు. దక్షిణ సిరియా నుంచి డమాస్కస్ వైపు పయనిస్తున్నట్లు తెలిపారు. తిరుగుబాటుదారులు దేశ రాజధాని శివార్లకు చేరుకోవడం 2018 తర్వాత ఇదే మొదటిసారి.దాదాపు దశాబ్దం పాటు అంతర్యుద్ధంతో తల్లడిల్లి.. గత కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్న సిరియాలో తిరుగుబాటుదారులు కొంతకాలంగా మళ్లీ రెచ్చిపోతున్న విషయం తెలిసిందే. బషర్ అల్‌అసద్ నేతృత్వంలోని ప్రభుత్వ దళాల్ని వెనక్కినెడుతూ.. ఇప్పటికే పలు కీలక నగరాలను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. అయితే.. దేశంలోని మూడో అతిపెద్ద నగరమైన హోమ్స్‌ను కాపాడుకునేందుకు సిరియా సైన్యం పెద్ద సంఖ్యలో బలగాలను అక్కడికి తరలించింది. ఈ ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సిరియాను భారతీయులు తక్షణమే వీడాలంటూ భారత విదేశాంగశాఖ ఇప్పటికే అడ్వైజరీ జారీ చేసింది.



## యాదాద్రి జిల్లాలో ఘోర ప్రమాదం.. కారు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురి మృతి

**తెలంగాణ ముచ్చట్లు, భూదాన్ పోచంపల్లి:**

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. కారు చెరువులో మునగడంతో ఐదుగురు యువకులు మృతి చెందారు. పోలీసులు వారి మృతదేహాలను వెలికితీశారు. మృతులను హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని ఆర్టీసీ కాలనీకి చెందిన హర్ష, దినేశ్, వంశీ, బాలు, వినయ్‌గా గుర్తించారు. మృతదేహాలను భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు యువకులున్నారు. మణికంఠ యాదవ్ అనే వ్యక్తి కారు అద్దాలు పగులగొట్టి సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. హైదరాబాద్ నుంచి భూదాన్ పోచంపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా 20 నుంచి 21 ఏళ్ల వయసు లోపు వారే. శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి వీరు బయలుదేరినట్లు సమాచారం. మద్యం మత్తులోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై భూదాన్ పోచంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**గ్రామస్థుల నిరసన..**

సంఘటనా స్థలి వద్ద జలాల్‌పూర్ గ్రామస్థులు నిరసనకు దిగారు. ప్రమాదకరంగా ఉన్న మలుపు వద్ద సూచికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా రాకపోకలు స్తంభించాయి.



## ప్రజాపాలన విజయోత్సవాలు.. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ మైదానం తెలంగాణ విశిష్టతను తెలిపే పాటలతో మార్మోగింది. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ సారథ్యంలో ప్రత్యేకంగా సంగీతవిభావరి నిర్వహించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరై సాంస్కృతిక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. భారీగా తరలివచ్చిన ప్రజలను వందేమాతరం శ్రీనివాస్ బృందం తమ పాటలతో ఉర్రూతలూగించింది. కల్పన, సాయిచరణ్ ఆలపించిన ‘పూసిన పున్నమి వెన్నెల’ అంటూ సాగే తెలంగాణ గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## లగచర్ల దాడి కేసు.. పోలీసు కస్టడీకి పట్నం నరేందర్‌రెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

లగచర్ల దాడి ఘటన కేసులో చర్లపల్లి జైలులో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ) ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. జైలు నుంచి వికారాబాద్‌కు తరలించారు. ఆయనను ఇవాళ, రేపు విచారించనున్నారు.

నరేందర్‌రెడ్డిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా.. కొడంగల్ ప్రథమశ్రేణి న్యాయమూర్తి బి.శ్రీరామ్ విచారణ జరిపి రెండు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో శనివారం ఉదయం నుంచి ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు ఆయనను పోలీసులు ప్రశ్నించనున్నారు.

# కాంగ్రెస్‌పై సమరశంఖం పూరించిన తెలంగాణ బీజేపీ నేతలు..

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

ఇంతకాలం సైలెంట్‌గా తెలంగాణ బీజేపీ నేతలు.. ఒక్కసారిగా దూకుడు పెంచాడు. సరూర్ నగర్ వేదికగా భారీ బహిరంగ సభ పెట్టి.. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటై ఏడాది పూర్తైన సందర్భంగా.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే లక్ష్యంతో బీజేపీ భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రసంగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం రానుందన్నారు. 12 నెలల్లో ఒక్క కొత్త పెన్షన్ కూడా లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమ శంఖారావం పూరించామని కిషన్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీదే గెలుపు అని ధీమా వ్యాక్తం చేశారు కేంద్ర మంత్రి. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అని ఉద్ఘాటించారు.

**కేంద్రమంత్రి బండి సంజయ్ నెక్స్ట్ లెవెల్ కామెంట్స్..**

తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌కే సర్కార్ నడుస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ లీడర్ ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని వ్యాఖ్యానించారు. రేవంత్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. సీఎం రేవంత్‌కు సంక్రాంతి వరకు సమయం ఇస్తున్నామని.. ఆ తరువాత ఏ ఒక్క కాంగ్రెస్ నేతను రోడ్లపై తిరగనివ్వమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలేనని విమర్శించారు బండి సంజయ్. 20 వేల ఉద్యోగాలు ఇచ్చి.. 55 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. కొత్త జీవోలు తెచ్చి నిరుద్యోగులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. 317 జీవో గురించి సీఎం రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి సూటిగా ప్రశ్నించారు. బీసీ సబ్ ప్లాన్ అమలు ఏమైందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కేంద్రమంత్రి బండి సంజయ్. దేవాలయాలపై దాడులను ప్రజలు మర్చిపోరన్నారు. జీహెచ్ఎంసీ మేయర్ పీఠం బీజేపీదేనని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. భాగ్యనగర్‌ను బంగ్లాదేశ్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రమంత్రులు ఏం తెచ్చారని ప్రశ్నిస్తున్న రేవంత్.. ముఖ్యమంత్రిగా ఉండి ఏం చేశారు ప్రశ్నించారు. కేంద్రం డబ్బులతో కట్టి.. ఇందిరమ్మ ఇళ్లు అంటున్నారని విమర్శించారు. ప్రధాని ఫొటో లేకుండా ఇళ్లు పంపిణీ చేస్తే అడ్డుకుంటామని తేల్చి చెప్పారు బండి సంజయ్.

**ఏం చేశారని సంబరాలు..**

ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం అయిందని.. ఏడాదిలో ఏం చేశారని కాంగ్రెస్ సంబరాలు చేస్తోందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. 70 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉండగా.. కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే చేశారన్నారు. ఏ ముఖం పెట్టుకొని.. ఏం వెలగబెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి తరహాలో రేవంత్ మాట్లాడుతున్నారా? నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిలో భాష, గౌరవం లేకుండా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారంటూ సీఎం తీరును తప్పుపట్టారు. లంకె బిందెలు తవ్వుకోవడానికి సీఎం అయ్యావా.. లేక ప్రజలకు సేవ చేయడానికి సీఎం అయ్యారా అని నిలదీశారు. పేద ప్రజలకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తోందన్నారు.



### ఎంపీ లక్ష్మణ్ కామెంట్స్..

ఎన్నికల హామీలను కాంగ్రెస్ అటకెక్కించిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతుభరోసా ఇవ్వలేదు.. రైతుబంధు ఆపేశారన్నారు. 74 లక్షల మంది రైతులు అప్పులు తీసుకుంటే.. కేవలం 24లక్షల మందికే రుణమాఫీ చేశారని పేర్కొన్నారు. రుణమాఫీపై మంత్రులు పొంతనలేని మాటలు చెబుతున్నారని విమర్శించారు. దేశాన్ని అస్థిరపర్చేలా కాంగ్రెస్ కుట్రలు పన్నుతోందని ఎంపీ ఆరోపించారు.



# కొత్త మార్గాల్లో సింగరేణి విస్తరణ!

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

ఇంతకాలం బొగ్గు గనులు, విద్యుదుత్పత్తి కేంద్రాలతో వ్యాపారం సాగిస్తున్న సింగరేణి సంస్థ పలు ఇతర వ్యాపారాలను చేపట్టాలని నిర్ణయించింది. బొగ్గు తవ్వకాలపైనే ఆధారపడితే ఎక్కువకాలం మనుగడ ఉండదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంతో సంస్థ ఆ కొత్త అవకాశాల దిశగా ముందడుగు వేస్తోంది. బొగ్గు గనుల తవ్వకాల్లో అపార అనుభవం, సాంకేతిక నైపుణ్యం ఉన్నందున దానిని ఇతర మూలకాలు, ఖనిజాల తవ్వకాలకు వినియోగిస్తూ, వ్యాపార విస్తరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి సూచించింది. దీనిపై అధ్యయనానికి కన్సల్టెన్సీ బాధ్యతలను డెలాయిట్, ప్రైస్‌వాటర్ కూపర్స్ (పీడబ్ల్యుసీ)లలో ఒకదానికి ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నారు. కొత్తగా 5 వేల మెగావాట్ల సౌర విద్యుత్కేంద్రాలను నిర్మించాలనేది సింగరేణి ప్రణాళిక. దశాబ్దాలుగా తవ్వుతున్న బొగ్గు గనుల్లో కొన్నిటిలో నిల్వలు ముగియడంతో వాటిని మూసివేసింది. ఆ ఖాళీ స్థలాల్లో సౌర విద్యుత్తు, పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు (పీఎస్‌పీ)లను చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా రామగుండంలో 500 మెగావాట్లు, ఇల్లెందులో మరో 100 మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంతో పీఎస్‌పీలను నిర్మించాలని నిర్ణయించింది. ఖాళీ స్థలాల్లోనే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేసేందుకు కూడా ప్రణాళికలున్నాయి. 2035 నాటికి తెలంగాణలో 40వేల మెగావాట్ల హరిత ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

ఈ నేపథ్యంలో త్వరలో సౌర, థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టులపై రూ.55 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టాలని సింగరేణి లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో ఉన్న థర్మల్ విద్యుత్తు కేంద్రంలో అదనంగా మరో 800 మెగావాట్ల ప్లాంటు నిర్మాణానికి తాజాగా టెండర్లు పిలిచింది. రామగుండంలో మరో ప్లాంటును కూడా జెన్‌కోతో కలసి చేపట్టనుంది. ఒడిశా రాష్ట్రంలోని నైనీ ప్రాంతంలో వచ్చే నెల నుంచి కొత్తగా తవ్వే గనిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించబోతోంది. అక్కడికి సమీపంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో థర్మల్ ప్లాంటు నిర్మించాలని అక్కడి ప్రభుత్వంతో చర్చిస్తోంది. ఇది ఖరారైతే దాదాపు రూ.20 వేల కోట్ల పెట్టుబడి అక్కడ పెట్టాల్సి ఉంటుందని అంచనా. పీడబ్ల్యుసీ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగా తెలంగాణలో కొత్తగా 5 వేల మెగావాట్ల సౌర విద్యుత్కేంద్రాలను నిర్మించేందుకు దాదాపు మరో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇవి కాకుండా లిథియం వంటి ఖనిజాల తవ్వకాలకు కొత్త గనులను చేపట్టాలని ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అధ్యయనం చేయిస్తోంది. ఈ విషయంలో అన్ని వ్యాపార అవకాశాలను పరిశీలించాలని సింగరేణిని ఆదేశించినట్లు ఉపముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క 'ఈనాడు'కు చెప్పారు. దీంతో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయి ఆయన వివరించారు.

# యువతను మోసం చేసిన కాంగ్రెస్

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**



బంజారాహిల్స్, న్యూస్‌టుడే: బూటకపు హామీలతో యువతను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన తెలంగాణ జాగృతి నేతల సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "యువ వికాసం, విద్యాజ్యోతి పథకాలు ప్రకటించి కాంగ్రెస్ పార్టీ యువత ఓట్లు దండుకొంది. అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నా ఇంతవరకు వాటి ప్రస్తావనే లేకపోవడం శోచనీయం. రూ.3 లక్షల్లోపు ఆదాయం ఉన్న బీసీలకు 100% ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదు. మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున, విద్యార్థినులకు స్కూటీలు ఎప్పటి నుంచి ఇస్తారో సీఎం చెప్పాలి" అని కవిత డిమాండ్ చేశారు. వాంకిడి గురుకుల పాఠశాలలో ఇటీవల విషాహారం తిని మృతిచెందిన విద్యార్థిని శైలజ కుటుంబాన్ని తాను స్వయంగా పరామర్శించి రూ.2 లక్షల ఆర్థికసాయం అందజేస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు.



# హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ.. హైవేపై సినిమా తరహాలో ఛేజింగ్

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

నగరంలో అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడిని పట్టుకోవడానికి హైదరాబాద్‌విజయవాడ హైవేపై సినిమా తరహాలో ఛేజింగ్ చేశారు. సూర్యాపేట వరకు వెంబడించి చివరకు పట్టుకున్నారు.

హయత్‌నగర్ లో 108 వాహనాన్ని ఓ దొంగ చోరీ చేసి పరారయ్యాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. చిట్యాల వద్ద పట్టుకునేందుకు యత్నించగా.. ఓ వ్యక్తిని ఢీకొట్టాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేట్‌ను ఢీకొట్టి వేగంగా ముందుకెళ్లాడు. టేకుమట్ల వద్ద రోడ్డుపై అడ్డంగా లారీలు పెట్టి పోలీసులు దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అంబులెన్స్ ఢీకొట్టిన ఘటనలో జాన్‌రెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.



# గంజాయి, డ్రగ్స్‌పై ఫోకస్ పెట్టాలి.. మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

**తెలంగాణ ముచ్చట్లు, ఖమ్మం:**

విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా పోలీస్‌లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఖమ్మం నగరంలో మామిళ్ళగూడెం, సారథి నగర్ కాలనీలను అనుసంధానం చేసే రైల్వే అండర్ మినీ బ్రిడ్జిని ఇవాళ (శనివారం) మంత్రి తుమ్మల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ....ఖమ్మం నగరంలో ట్రాఫిక్ కష్టాలు లేకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడు అండర్ బ్రిడ్జిని తాను శాంక్షన్ చేశానని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నపుడు శంకుస్థాపన చేశానని గుర్తు చేశారు. ప్రజా పాలన ఏడాదిలో అర్.యుబీ ప్రారంభోత్సవం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మం నగరంలో విశాలమైన రహదారులు, పార్క్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. 500 ఎకరాలు ఉన్న వెలుగుమట్ల పార్క్‌ను ఖమ్మం నగరానికి పర్యాటక ప్రదేశంగా ల్యాండ్ మార్క్‌గా అభివృద్ధి చేశానని తెలిపారు. ఖమ్మం చరిత్ర తెలిపేలా ఖిల్లాపై రోప్‌వే ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెరుగుతున్న అర్బన్ పాపులేషన్‌కు తగ్గట్టుగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పరిశుభ్రంగా విశాలమైన రహదారులు పచ్చదనంతో ఇతర నగరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. నాలాలు పూడ్చి అక్రమ కట్టడాలు నిర్మించడం వల్లే మున్నేరుకు వరద ముంపు గండం వచ్చిందని చెప్పారు. అడవులను కొట్టడం వల్లే కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. ఖమ్మం విప్లవాల పురిటిగడ్డ అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో నైజాం రజాకార్లను తరిమి కొట్టిన జిల్లా ఖమ్మం జిల్లా అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తనకు మంత్రిగా అవకాశం ఇచ్చిన ఖమ్మం ప్రజలకు తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.



# రూ.కోటితో డ్రైనేజీ పనులకు శ్రీకారం

**తెలంగాణ ముచ్చట్లు మేడ్చల్:**

శిథిలావస్థకు చేరుకున్న మేడ్చల్ హైజింగ్ బోర్డు కాలనీ ప్రధాన రోడ్డు డ్రైనేజీ పైప్‌లైన్ పనుల ప్రారంభానికి అధికారులు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి ప్రత్యే చొరవతో రూ.కోటి నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు సోమవారం(రేపు) పనులు ప్రారంభించనున్నారు. కాగా 'గుంతలు పూడ్చేదెప్పుడో?' అనే శీర్షిక శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి బల్దియా అధికారులు, ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, డీఈఈ విజయలక్ష్మి, ట్రాఫిక్ ఏసీపీ కెంకట్‌రెడ్డి, సీఐ హనుమాన్‌గౌడ్‌లతో కలిసి శనివారం జాతీయరహదారి నుంచి హౌజింగ్‌బోర్డు మీదుగా వెళ్ళే రైల్వేస్టేషన్ రోడ్డును పరిశీలించారు. మేడ్చల్ తుమ్మ చెరువు నుంచి హౌజింగ్ బోర్డు కాలనీ మీదుగా వివేకానంద చౌరస్తా ఎస్‌బీఐ వరకు శథిలావస్తలో ఉన్న పైప్‌లైన్‌ను పరిశీలించారు. ప్రస్తుతం ఫీటున్నర ఉన్న డ్రైనేజీ పైప్ లైన్‌ను తొలగించి దానిస్థానంలో మూడు ఫీట్ల పెద్ద పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.హౌజింగ్ బోర్డు ప్రధాన రోడ్డు మూసివేతప్రస్తుతం హౌజింగ్‌బోర్డు ప్రధాన రోడ్డులో డ్రైనేజీ పనులు పూర్తయ్యే వరకూ రోడ్డుపై రాకపోకలను నిషేధించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐ హనుమాన్‌గౌడ్‌లతో కలిసి ప్రత్యామ్నాయ మార్గం కోసం సర్వే నిర్వహించారు. ప్రస్తుతం వివేకానంద చౌరస్తా నుంచి హౌజింగ్ బోర్డు కాలనీ మీదుగా రైల్వే స్టేషన్ వెళ్లే వాహనాలను వివేకానంద చౌరస్తా నుంచి పాత జాతీయ రహదారి మీదుగా మహవీర్ చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్ చేరుకునే వీలు కల్పిస్తున్నారు. కాగా పాత జాతీయ రహదారి మధ్య ఫుట్‌పాత్‌పై చిరువ్యాపారులను మార్కెట్ కమిటీ రైతుబజార్‌కు తరలించాలని అధికారులు నిర్ణయించారు. ఈమేరకు వ్యాపారస్తులతో అధికారులు చర్చలుజరిపారు. సోమవారం నుంచి వ్యాపారస్తులు పాతజాతీయ రహదారిపై నుంచి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగే విధంగా దుకాణాలు ఏర్పాటు చేయరాదని అదేశాలు జారీచేశారు. పనులు పూర్తయ్యేంత వరకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఈ సందర్భంగా కోరారు.

# ఇండియా బ్లాక్‌కు సమాజ్‌వాదీ పార్టీ గుడ్ బై..

**తెలంగాణ ముచ్చట్లు, డీల్లీ**



మహావికాస్ అఘాడీకి బీటలు పడుతున్నాయి. గత నెలలో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి మూటగట్టుకున్న ఈ కూటమికి సమాజ్‌వాదీ పార్టీ రూపంలో మరో షాక్ తగిలింది. కూటమికి గుడ్ బై చెప్పేసింది. బాబ్రీ మసీదు కూల్చివేతకు 32 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఉద్ధవ్ థాక్రే వర్గం శివసేన నేత మిలింద్ నర్వేకర్ న్యూస్‌పేపర్లలో వ్యతిరేకంగా యాడ్స్ ఇవ్వడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది సమాజ్ వాదీ పార్టీ. బాబ్రీ మసీదు కూల్చివేతను ఒక వేడుకతో పోల్చడాన్ని అఖిలేష్ యాదవ్ పార్టీ తప్పుబట్టింది.

ఎక్స్‌లో నవ్రేకర్ మసీదు కూల్చివేత ఫోటోను, దాని పక్కనే శివసేన వ్యవస్థాపకులు బాల్‌థాక్రే ఫోటోను జతచేసి పోస్టు చేశారు. మసీదు కూల్చివేసిన వారిని చూస్తే గర్వంగా ఉందని బాల్‌థాక్రే చెబుతున్నట్లుగా కామెంట్స్ రాశారు.అంతేకాదు ఇదే పోస్టులు ఉద్ధవ్ థాక్రే, ఆదిత్య థాక్రే, నర్వేకర్‌ల ఫోటోలు కూడా ఉన్నాయి. ఈ పోస్టుపై సమాజ్ వాదీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది.

మహారాష్ట్ర సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అబు అజ్మీ ఈ పోస్టుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "శివసేన చేసిన ఈ పోస్టులు అభ్యంతరకరంగా ఉన్నాయి. బాబ్రీ మసీదును కూల్చివేసిన వారిని అభినందించడం తప్పు. మహావికాస్ అగాఢీలో ఎవరైనా ఇలాంటి పోస్టులు పెడితే ఇక బీజేపీకి వారికి తేడా ఏముంది..? వారితో కలిసి ఎలా నడవగలం" అని అబు అజ్మీ ప్రశ్నించారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచే మహా వికాస్ అగాఢీ కూటమిలో విబేధాలున్నాయనే విషయాన్ని అబు అజ్మీ చెప్పారు. ఎప్పుడూ సమాజ్ వాదీ పార్టీ అభిప్రాయాన్ని తెలిపేందుకు కూటమి నాయకులు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. టికెట్ల కేటాయింపులో కూడా తమను పరిగణలోకి తీసుకోలేదని వాపోయారు. కూటమిలోని పార్టీల మధ్య సహాయసహకరాలు లోపించాయని అన్నారు.మహాయుతి కూటమి మధ్య విబేధాలు వచ్చి సవాళ్లు ఎదుర్కొంటున్న వేళ మహావికాస్ అగాఢీ నుంచి సమాజ్ వాదీ పార్టీ బయటకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.మహారాష్ట్ర అసెంబ్లీలో సమాజ్‌వాదీ పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలున్నారు. ఇక సమాజ్‌వాదీ పార్టీ మహావికాస్ అగాఢీ నుంచి బయటకు రావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే సమాజ్ వాదీ పార్టీ అధినాయకత్వంతో చర్చించేందుకు ఎన్సీపీ శరద్ పవార్ వర్గం నేత సుప్రియా సూలే ముందుకొచ్చారు. జాతీయ రాజకీయాల్లో తాము అఖిలేష్ యాదవ్‌తో చాలా దగ్గరగా కలిసి పనిచేస్తున్నామని సుప్రియా సూలే అన్నారు. అయితే మహారాష్ట్రలో వారు ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో తనకు సమాచారం లేదని చెప్పారు.అఖిలేష్ యాదవ్‌తో మాట్లాడి తిరిగి కూటమిలో చేరేందుకు ఒప్పిస్తానని చెప్పారు. మరోవైపు సమాజ్‌వాదీ పార్టీ నేతలతో చర్చించి అసలు సమస్య ఎక్కడ వచ్చిందో తెలుసుకుని ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ చెబుతోంది.

ఇక అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారాన్ని మహావికాస్ అగాఢీ నేతలు బాయ్‌కాట్ చేయగా, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరై ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేయడం కొసమెరుపు.



# కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్ :**

సీఆర్ కట్టింది కాళేశ్వరం కాదు..కూలేశ్వరం అని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నల్లగొండలో జరిగిన కాంగ్రెస్ విజయోత్సవాల్లో మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద సొరంగం అయిన SLBC ప్రాజెక్టు ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టుకోసం మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కొట్లాడానని అన్నారు. 60 శాతం పూర్తయిన ప్రాజెక్టును బీఆర్ఎస్ పాలనలో పెండింగ్ లో పెట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ఎస్ ఎల్ బీసీ పనులు వేగంగా పూర్తి చేసి రెండేళ్లలో ప్రారంభిస్తామన్నారు. నల్లగొండ కాంగ్రెస్ కు కంచుకోట.. జిల్లా ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. జిల్లా ప్రజల అండతోనే అధికారంలోకి వచ్చాం..నల్లగొండ జిల్లాను బంగారు కొండగా మారుస్తామని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. కేసీఆర్ గురించి మాట్లాడటం దండగా... కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదు.. కూళేశ్వరం అని విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# 52 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం

**చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:**

చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో రూ. 25 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణం, రూ. 12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణం, రూ. 20 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు పనులకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలో 25 లక్షల మంది రైతుల రుణమాఫీకి రూ. 21 వేల కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు దేశంలోనే ప్రత్యేకమైనవి అన్నారు. ఏకకాలంలో 55 వేల నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని, ఉద్యోగ అవకాశాలను కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.లింగంపల్లి గ్రామం తనకు ప్రత్యేకమైన అభిమానం కలిగిన ప్రాంతమని, గ్రామపంచాయతీ భవనాన్ని ఏడాదిలోపు పూర్తి చేయడంతో పాటు, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట సాగుకు గోదావరి జలాలను వచ్చే వర్షాకాలానికి అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి 6,500 ఇళ్లను మంజూరు చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, వీటి ద్వారా బడుగు, బలహీన వర్గాలకు స్వప్నగృహాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు చేయడం ప్రజలకు అర్థమవుతోందని, ప్రజా సంక్షేమం కోసం ప్రతి వర్గాన్ని ఆదుకోవడం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు పేదలకు వరం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

జఫర్గడ్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. 34 మంది లబ్ధిదారులకు 10.46 లక్షల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులు, 31 మంది ఆడబిడ్డలకు 31.03 లక్షల రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్ష్మి వంటి కార్యక్రమాలను నిరంతరాయంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. తన ఎమ్మెల్యే పదవీకాలం మొదటి సంవత్సరంలోనే నియోజకవర్గానికి రూ. 750 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేయించానని తెలిపారు.

**సిసి రోడ్లకు శంకుస్థాపన**

జఫర్గడ్ మండలంలో రూ. 50 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదనంగా, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను నిర్మించేందుకు త్వరలో చర్యలు చేపడతామని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**

పేదలకు సొంతింటి కల నెరవేర్చడంలో ప్రభుత్వ కృషిని వివరిస్తూ, మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇండ్ల మంజూరు చేపట్టామని, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 3,500 ఇళ్లతో పాటు అదనంగా మరో 2,500 ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.

**కాంగ్రెస్ ఘనతపై హర్షం**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ ద్వారా దేశంలోనే అత్యధికంగా 25 లక్షల మంది రైతుల కోసం రూ. 21 కోట్ల రుణమాఫీని అమలు చేసిందని, రాష్ట్ర అభివృద్ధికి పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్‌పై విమర్శలు**

బీఆర్ఎస్ పార్టీ పది ఏళ్ల పాలనలో నిరుద్యోగులను విస్మరించిందని, వారి హామీలను అమలు చేయడంలో విఫలమైందని కడియం శ్రీహరి ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉండగా మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

- ప్రారంభించిన ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి

**చెన్నూరు, తెలంగాణ ముచ్చట్లు:**

చెన్నూరు పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌ను చెన్నూరు ఎమ్మెల్యే డా. వివేక్ వెంకటస్వామి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సందేశంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.తనకు కూడా లయన్స్ క్లబ్‌లో సభ్యత్వం ఉన్నట్లు గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే, క్లబ్ సభ్యులతో కలిసి సమాజానికి సేవ చేయడం గర్వంగా అనిపిస్తుందని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్య నిపుణులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం

**జఫర్ ఘడ్,తెలంగాణ ముచ్చట్లు:**

జఫర్గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, మాచిరెడ్డిగూడెంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి, తీగారం గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి, రూ. 18 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి రహదారుల నిర్మాణం కీలకమని, అన్ని గ్రామాలకు సరైన రహదారులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్ల అభివృద్ధిని కేవలం శంకుస్థాపనలకే పరిమితం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రహదారి సమస్యల నుంచి విముక్తి చేయనున్నట్లు తెలిపారు. పేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని, గత ప్రభుత్వ అప్పుల భారం కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ రైతులకు పంట రుణమాఫీ, రోడ్ల అభివృద్ధి, మరియు పేదల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు.

**వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం**

66 లక్షల ఎకరాల వరి సాగు, కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. క్వింటాకు రూ. 500 బోనస్ అందించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిబద్ధతకు నిదర్శనమన్నారు.

**పరిపూర్ణ అభివృద్ధి హామీ**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందని, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని

**యాదాద్రి,తెలంగాణ ముచ్చట్లు:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శివారులోని ప్రముఖ వైష్ణవ ఆలయం స్వర్ణగిరి స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మాట్లాడుతూ, స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందకరమని, స్వర్ణగిరి ఆలయం తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద వెంకటేశ్వర స్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనీ, మరింత అభివృద్ధి సాధించేందుకు స్వామి వారి ఆశీస్సులు అవసరమని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో తన నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం బాగుండాలని, పాడి పంటలు సస్యశ్యామలం కావాలని స్వామి వారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శనివారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తవడానికి సమష్టి సహకారం అవసరమని గ్రామస్తులకు సూచించారు.ఆలయ నిర్మాణం కోసం అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రేణుక ఎల్లమ్మ ఆలయం గ్రామం కేంద్రంగా పూజలు, ఉత్సవాలకు ప్రత్యేకమైన స్థానం కల్పిస్తుందని, ఆలయ నిర్మాణం పూర్త



యిన తర్వాత భక్తులకు మరింత సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# అభివృద్ధి పథంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆడిటోరియంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. గత ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంలో జరిగిన పురోగతిని ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల సమీకరణకు ప్రాధాన్యం ఇస్తామని, అందరి మద్దతుతో ప్రజల అవసరాలను నెరవేర్చేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

**నియోజకవర్గానికి ప్రాధాన్యత:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాకు 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించారని, ఈ నిధులతో మామునూరు ఎయిర్‌పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వాలు దాటవేసిన సమస్యలను ప్రజా ప్రభుత్వం సమర్థంగా పరిష్కరిస్తోందని అభిప్రాయపడ్డారు.

**నయీమ్ నగర్ నాలా పూర్తి:**

వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నయీమ్ నగర్ ప్రాంతంలో నాలా పనులు ఏడాది కాలంలో పూర్తి చేసి ప్రజలకు కష్టాలు తప్పించామని కేఆర్ నాగరాజు వివరించారు.

**ప్రతిపక్షాలపై విమర్శలు:**

ప్రజా ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు ప్రతిపక్షాలకు సహించలేకపోతున్నాయని, అసత్య ప్రచారాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయని ఆయన విమర్శించారు.ఈ సభకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఇతర ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు

# కంప్యూటర్కు ధీటుగా ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ కు అవకాశాలు గుండాల కృష్ణ

- యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఈ.సి.ఈ. మరియు ఈ. ఈ.ఈ. స్వాగత వేడుకలు
- ఆనందోత్సహాల మధ్య నూతన విద్యార్థులకు ఆహ్వానం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





పెరుగుతున్న కంప్యూటర్ సైన్స్ కోర్సుల ఆదరణ తో రానున్న రోజులలో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ల విపరీతమైన కొరత ఏర్పడే అవకాశం ఉందని తద్వారా నైపుణ్యం కలిగిన ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ.ఈ. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉన్నట్లు యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోబొటిక్స్, డ్రైవర్స్ కార్ మరియు పారిశ్రామిక రంగాలలో కంప్యూటర్ సైన్స్ కు ధీటుగా ఎలక్ట్రికల్ విద్యార్థులకు మంచి ఆదరణ లభిస్తుందని వారికి సూచించారు.ప్రభుత్వరంగ సంస్థలలో ప్రత్యేకించి జెన్కో, ట్రాన్స్కో, బి.హెచ్.ఈ.యల్, మరియు ఇతర రంగాలలో మెరుగైన ఉద్యోగ అవకాశాలతో పాటు కంప్యూటర్ సైన్స్ సంబందిత కోర్సులను నేర్చుకోవడం ద్వారా రెండు విధాల ఎలక్ట్రికల్ విద్యార్థులకు ఉపాధి సులభతరం అవుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. జర్మనీ, కొరియా మరియు జపాన్ వంటి దేశాలలో కూడా విపరీతమైన డిమాండ్ కలిగిన ఏకైక కోర్సు ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ అని వారు అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సు అనుసంధానం చేయడం ద్వారా రోబోటిక్స్ మరియు ఎంబెడెడ్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన కోర్సుల తో మెడికల్ రోబోటిక్స్, రోబోటిక్స్ సర్జరీలు వంటివి ఆవిష్కరించగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు. వి.ఎల్.యస్.ఐ., మరియు ఎంబెడెడ్ సిస్టమ్స్ వంటి కోర్సులపై విద్యార్థులు దృష్టి సారించాలని వారు అభిప్రాయపడ్డారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ. ఈ. విభాగ అధిపతులు డా॥ అమిత్ బింధాజ్, డా॥ టి. చరణ్ సింగ్ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు. డా॥ యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- వనపర్తి కంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి పట్టణం లో విద్యాశాఖలో పనిచేస్తున్న ఎస్ఎస్ఎ తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన న్యాయమైన హామీ లను నెరవేర్చాలని వనపర్తి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ అన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహారా దీక్షకు శనివారం వనపర్తి నియోజకవర్గ కంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మద్దతు తెలిపారు. సమగ్ర శిక్ష విద్యావిభాగం లో నేడు కాంట్రాక్ట్ ఉద్యోగుల పాత్ర కీలకం అని సమగ్ర శిక్షా ఉద్యోగులు విద్యా విభాగం లో తీసుకున్న జీతానికి చేస్తున్న పనికి చాలా వ్యత్యాసం ఉంది..ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత గ్రాడ్యుయేట్స్, మేధావులను మల్లి ఇలా దీక్ష లో చూడటం బాధకరం గా ఉందని తెలిపారు. ఇచ్చిన హామీ లు నెరవేర్చుటలో ప్రభుత్వం హుందాగా ఉండాలి.ప్రభుత్వం ప్రజలతో తస్సంబంధాలు బలోపేతంగా ఉండాలని కోరారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల కు మినిమం పే స్కేల్ , ఆరోగ్యభీమా, ఉద్యోగ భద్రత అంశాలపై వీలైన త్వరగా అమలు చెయ్యాలని కోరారు.



## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి డాక్టరేట్ పొందిన తొలి గిరిజన బిడ్డ

- మెగా వత్ రవిని సన్మానించిన గిరిజన నాయకులు

**వనపర్తి జిల్లా ప్రతినిధి ,తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామం పుల్యా తండాకు చెందిన తల్లి బామిని,తండ్రి పుల్యా నాయక్ దంపతుల కుమారుడు అయిన మేఘవాత్ రవి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి ఫార్మసీ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేటు పొందారు.వ్యవసాయ కుటుంబంలో జన్మించిన మెగావత్ రవి చిన్నప్పటి నుంచి తన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి చేయడం జరిగింది. మెగావత్ రవికి గిరిజన నాయకులు పెద్దమందడి మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్, బంజారా యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్ అభినందనలు తెలిపారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించి,ఉస్మానియా యూనిర్సిటీలో ఫార్మాస్యూటికల్ డిపార్టుమెంటు యందు ఫార్ములేషన్ అండ్ ఎవాల్యూషన్ ఆఫ్ లిపోసోమల్ జెల్ ఫర్ ట్రాన్సడర్మల్ అప్లికేషన్ యూజింగ్ అంటిబ్యాక్టీరియల్ ఏజెంట్స్ అనే టాపిక్ పై పీహెచ్డీ పట్టా పొందారు. ప్రస్తుతం మహాత్మ జ్యోతిబాపులే బిసి గురుకుల చిట్యాల బాలుర పాఠశాలలో లైబ్రేరియన్ గా పనిచేస్తున్నారు.




## చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

**కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు**

కాజీపేట నగరానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చలో ఢిల్లీ కార్యక్రమానికి శనివారం ఉదయం ఢిల్లీకి ప్రయాణమయ్యారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ లో 60 శాతం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, కాజీపేట జంక్షన్ ను డివిజన్ చేయాలని, కాజీపేట స్టేడియంలో బస్టాండ్ కు స్థలం ఇవ్వాలని, స్టేషన్ రోడ్డు వ్యాపారులకు రైల్వే స్థలంలో స్టాల్స్ నిర్మించాలని , కాజీపేట రైల్వే స్టేషన్ నుండి బోడ గుట్ట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కేంద్ర రైల్వే మంత్రి కి సమర్పించడం అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరిగే ధర్నా కార్యక్రమానికి పాల్గొనుటకు బిఆర్ఎస్ నాయకులు బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శంకు నర్సింగరావు బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగరి రమేష్ టిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ కార్యదర్శి 47 వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, సిరిమల దశరథం, అఫ్జల్ , కొండ్ర శంకర్ , అశోక్ ,బరిగల వినయ్, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.



## యాదవుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి చిత్తారు శ్రీహరి యాదవ్

- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చిత్తారుశ్రీహరి యాదవ్ సేవలు మరువలేనివని, వారు లేని లోటు ఇప్పటికీ అలాగే మిగిలి ఉందని, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని, వారు చేసిన సేవలకు గుర్తింపుగా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్మించిన ఖమ్మంలో ఉన్న గోకుల కృష్ణ సేవా సమితి భవనానికి చిత్తారు శ్రీహరి యాదవ్ స్మారక భవనంగా నామకరణం చేయాలని, గతంలో కొంతమంది వ్యక్తులు అడ్డుకోవడం వలన నామకరణం చేయలేకపోయామని, నామకరణం చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు దివంగత కీర్తిశేషులు చిత్తారు శ్రీహరి యాదవ్ 13వ వర్ధంతి కార్యక్రమం వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో ఘనంగా జరిగింది. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తదితర యాదవ ప్రముఖులు చిత్తారు శ్రీహరి యాదవ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గొప్ప మహానాయకుడు, వారి ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని, యాదవులంతా ఏకమైతే మనకు రాని పదవి అంటూ ఉండదని, మన యాదవుల కోసం ఏదో ఒకటి చేయాలని ప్రతిసారి, ప్రతి సందర్భంలో శ్రీహరి అనేవాడని వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్, లింగరాజు యాదవ్, రాచబంటి వంశీ, దుద్దుకూరి చంద్రావు, చిత్తారు నాగరాజు, వాకదాని కోటేశ్వరరావు చిత్తారు పుల్లయ్య యాదవ్, చెప్తారు మల్లేశం బొమ్మ వెంకటేశ్వర్లు, చిత్తారు కృష్ణయ్య చిత్తారు నాగేశ్వరరావు, గుమ్మ కృష్ణమోహన్ వీరభద్రం, కన్నె పైన రవి యాదవ్ మేడిదల మల్లేశం, మొరి మేకల కోటయ్య నన్నెబోయిన పద్మ, బండారు ప్రభాకర్, చిత్తారు గోవిందు, చిర్ర సూర్య నారాయణ, కంచర్ల నాగేశ్వరరావుమరియు తదితరులు పాల్గొన్నారు



## రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో దర్గాలో పూజలు

**కాజీపేట తెలంగాణ ముచ్చట్లు**

కాజీపేటలో ఏర్పాటు చేస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు ఎటువంటి ఆటంకాలు జరగకుండా పనులు సకాలంలో పూర్తి కావాలని కోరుతూ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో శనివారం కాజీపేటలోని దర్గాలో పూజలు నిర్వహించారు. గత నెల 24 నుండి తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు త్వరగా పూర్తి కావాలని, అదేవిధంగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ సర్వమత పూజలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నేడు కాజీపేట అఫ్జల్ బీయబాని దర్గా ను సందర్శించి దర్గా పీఠాధిపతి ఖుసుర్ పాషా ఆశీస్సులతో దర్గాలో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కొండ నర్సింగరావు కో కన్వీనర్ మహేష్, రవీందర్, భాస్కర్ , మాధవరావు నాగేష్, రాజలింగం, వైస్ చైర్మన్లు రవీందర్, ప్రవీణ్ లక్ష్మీనారాయణ, ఉదయ, భాస్కర్, సంపత్ స్థానిక మాజీ కార్పొరేటర్ అబ్బు బక్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభించిన తుమ్మల

- నెరవేరిన ఈ ప్రాంత ప్రజల కల

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సుదీర్ఘకాలంగా ఖమ్మం నగరవాసులు ఎదురుచూస్తున్న సారధి నగర్ మామిళ్లగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి మంత్రి తుమ్మల కృషితో ప్రజలకు అందుబాటులోకి వచ్చి వారి చేతుల మీదగా ప్రారంభోత్సవం జరుపుకోవడం శుభ పరిణామం, అనంతరం ఖమ్మం నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ దాదాపు నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కారమై శనివారం ఈ ప్రాంత ప్రజలు సమక్షంలో ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు అదేవిధంగా మీ అందరి సహకారంతో జిల్లా అధికార యంత్రాంగంతో ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి మౌలిక వసతులు రూపకల్పనకు ప్రజల కోసం సంక్షేమ పథకాల అమలుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్,నగర పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పూనకొల్లు నీరజ ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , మున్సిపల్ కమిషనర్ అగస్త్య , నగర పాలక సంస్థ ఉప మేయర్ ఫాతిమా జోహార్ ,స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి, దుదుకూరి వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు నాగండ్ల దీపక్ చౌదరి, వడ్డే బోయిన నరసింహారావు, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నగర బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, స్థానిక నాయకులు ఎస్కే రజ్జి, బోజడ్ల సత్యనారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, నగర ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పూర్తి

- మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు
- పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి తో కలిసి పనుల పరిశీలన

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సంక్రాంతి నాటికి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణం పూర్తవుతుందని ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి శనివారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి ఆదేశాలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో మార్కెట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మార్కెట్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులపై పూర్తి దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, అంబటి సుబ్బారావు తదితరులు ఉన్నారు.



## విజయవంతమైన ప్రపంచ వికలాంగ వారోత్సవ కార్యక్రమం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న దివ్యాంగబాల బాలికల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యంగ వారోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్ర మానికి హాజరైన ఖమ్మం జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ సీఎంఓ మరియు జిల్లా దివ్యాంగబాల బాల బాలికల సమన్వయ కర్త రాజశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగులను చిన్న చూపు చూడవద్దని వారికి తగిన సహాయ సహకారాలు అందిస్తే వాళ్లు జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదుగుతారని పేర్కొన్నారు అదేవిధంగా సమగ్ర శిక్ష అభియాన్ వారు దివ్యంగ చిన్నారులకు అందజేస్తున్న అన్ని దివ్యాంగుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమానికి చింతకాని మండలంలోని వివిధ గ్రామాల నుంచి దివ్యాంగ చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు సుమారు 85 మందికి పైగా హాజరు కావడం జరిగింది, ఈ కార్యక్రమంలో లచ్చగూడెం హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సుబ్బారావు, హై స్కూల్ మాథ్స్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్, మాజీ ఎంపీటీసీ శ్రీ గోవింద రావు, కొదమూరు ప్రాథమిక వైద్య కేంద్రం డాక్టర్ వి .వెంకటేశ్వరరావు, ఐకెపి భాస్కర రావు వారి సిబ్బంది, కోదుమూరు హై స్కూల్ స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ శ్రీ శివకుమార్, వందనం ప్రాథమిక పాఠశాల స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్ జి టి నరేష్, భవిత కేంద్రం నిర్వాహకఐఆర్పిలు కే .ఎస్ .కృష్ణారావు, బీ.దస్లి, కేర్ గివర్ ఏ లలిత కుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కవికొండల సీతాంజలి జ్ఞాపకార్థం వారి భర్త మల్లేశ్వరరావు, వారి కుమార్తె స్వాతి అల్లుడు మాధవ్ మనవడు సవ్యసాచి, భోజన వితరణ చేయడం జరిగింది.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే

# తెలంగాణకు ఏడు నవోదయ విద్యాలయాలు

- బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు కావటం బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వర రావు స్పష్టం చేశారు. తెలంగాణకు 21 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని తాము కోరితే కేంద్రం ఏడు నవోదయ విద్యాలయాలను మాత్రమే మంజూరి చేసిందన్నారు. ఈ మేరకు శనివారం లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపి ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజల సౌకర్యార్థం 2016 సంవత్సరంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నూతనంగా ఏర్పడిన జిల్లాలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభ లో నామ కేంద్ర మంత్రుల కు లేఖలు రాయడంతో పాటు పలుమార్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకించి మాట్లాడటం, ప్రశ్నలు కూడా సంధించిన సందర్భాన్ని మాజీ ఎంపీ నామ గుర్తు చేశారు. నూతన జిల్లాలు ఏర్పాటుకు ముందు రాష్ట్రం లో కేవలం 9 జిల్లాల్లోనే నవోదయ విద్యాలయాలు ఉండేవని మిగిలిన జిల్లాల్లో కూడా నవోదయ విద్యాలయాలు మంజూరు కావాలని ఆ సమయంలోనే సీఎం కేసీఆర్ కూడా ప్రధానికి లేఖ రాశారని నామ గుర్తుచేశారు.




**పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ గళం వినిపించిన నామ**

పార్లమెంట్ కు ఎన్నిక అయిన నాటి నుండే తెలంగాణ గళం వినిపించిన నామ అందులో భాగంగా 2019 లోక్‌సభలో బోధన సిబ్బంది రిజర్వేషన్ బిల్లు 2019 పై చర్చ సందర్భంగా కూడా నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరానని గుర్తు చేశారు. 2022 మార్చిలో నూతనంగా ఏర్పడిన జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొత్త జిల్లాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇంకా నూతన జిల్లాల లో కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు జరగలేదని అందుకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం తోపాటుగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్ రూరల్, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, వికారాబాద్, మెడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం పలుమార్లు కోరడం జరిగిందన్నారు.

**నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా వెనుకబడిన ప్రాంతాల విద్యాభివృద్ధి**

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధి లోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం ఏర్పాటు వలన రాష్ట్రంలోనే అత్యధిక షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు జనాభా కలిగిన ఈ జిల్లాలో గిరిజనుల అక్షరాస్యత స్థాయి పెరుగుతుందని, అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం తో పాటు అన్ని వర్గాల విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని నామ పేర్కొన్నారు. అంతే కాకుండా సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని, కొత్త విద్యాలయాలతో విద్యారంగ అభివృద్ధి సులభమవుతుందని తెలిపారు. ఈ నవోదయ విద్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెస్తే గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థులకు పెద్ద ప్రోత్సాహం లభిస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మంజూరైన కొత్త ఏడు నవోదయ విద్యాలయాలతో రాష్ట్రంలో వాటి మొత్తం సంఖ్య 16కి చేరిందన్నారు



## విద్యార్థి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలో భాగంగా వాలీబాల్ ఆడుతూ అస్వస్థతకు గురై మృతి చెందిన విద్యార్థి సాయి పుతిన్ కుటుంబ సభ్యులను శనివారం సాయంత్రం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు పరామర్శించారు. పెద్దమందడి మండలం బలిజపల్లి జంగమయ్యపల్లి జంట గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న సాయి పుత్తిన్ అనే విద్యార్థి పాఠశాలలో నిర్వహించిన ఆట పోటీలలో పాల్గొని ఆటలాడుతూ అస్వస్థతకు గురయ్యాడు.విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు తమ కుమారుడు అస్వస్థకు గురయ్యాడని ముందరి తండా కు చెందిన తల్లిదండ్రులు నీలమ్మ, రవి కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తల్లి నీలమ్మ వెంటనే పాఠశాలకు వెళ్లి తన కుమారుడితో మాట్లాడింది. తనకు ఏం కాలేదని ఆట ఆడిన సమయంలో కాస్త కళ్ళు తిరిగినట్లుగా ఉందని ఇప్పుడు బాగానే ఉన్నానని కుమారుడు తల్లితో చెప్పి నువ్వు ఇంటికి వెళ్ళు అనడంతో తల్లిని తిరిగి ఇంటికి వెళ్ళిపోయింది.అనంతరం విద్యార్థులు కలిసి భోజనం చేసిన సాయి పుతిన్ మళ్లీ తోటి విద్యార్థులు కలిసి ఆడుతున్న క్రమంలో ఒక్కసారిగా కళ్ళు తిరిగి కింద పడిపోయాడు.దాంతో అక్కడి ఉపాధ్యాయులు హుటాహుటిన విద్యార్థిని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో విద్యార్థికి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వివరించారు.వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులు ఆర్డీవో , ఎమ్మార్వో, ఎస్సై, డిఎంహెచ్ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో మాట్లాడారు.విద్యార్థి మృతిపట్ల పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడేలా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వారికి ఆదేశాలు జారీ చేశారు.కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల నిర్ణయం ప్రకారమే తుది నిర్ణయం తీసుకోబడుతుందని ఇందులో ఎవరి బలవంతపు నిర్ణయాలు ఉండకూడదని మీరు మీ నిర్ణయాన్ని స్వేచ్ఛగా చెప్పవచ్చునని ఎమ్మెల్యే వారికి సూచించారు.మీకు ఎలాంటి సమస్య ఉన్న 24 గంటలు నేను అందుబాటులో ఉంటానని కుటుంబానికి సైతం అన్ని విధాల తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.



## కలెక్టరేట్ లో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ (కలెక్టరేట్) ఉద్యోగుల సౌకర్యార్థం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లో పనిచేయుచున్న వివిధ శాఖల ఉద్యోగుల కొరకు ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుచేసినట్లు, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే, ఇట్టి ప్రథమ చికిత్స కేంద్ర సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. డి. కళావతి బాయి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అన్ని విభాగాల ప్రోగ్రామ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లు జరగొద్దు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై అధికారులు పూర్తి అవగాహన ఉండాలి.. కలెక్టర్
- ఈ నెల 20 లోగా దరఖాస్తుల డాటా సేకరణ పూర్తి చేయాలి.. కలెక్టర్
- మండల అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్షేత్ర స్థాయి డాటా సేకరణలో పొరపాట్లకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపీవోలు, మునిసిపల్ కమిషనర్ లకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఒక బృహత్తర కార్యక్రమమని, తరతరాలుగా కుటుంబంలో మార్పు తెచ్చే కార్యక్రమమని అన్నారు. రొటీన్ కార్యక్రమంలా భావన వద్దని, ఒక పేదవారికి శాశ్వత ఇంటి హక్కు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుటుంబం బిపిఎల్ కేటగిరి కి చెందినదై ఉండాలని, లబ్ది దారు స్వంత స్థలం కానీ, ప్రభుత్వం అందించిన స్థలం కానీ కల్గి ఉండాలన్నారు. లబ్దిదారు సదరు గ్రామం, యుఎల్బి లో నివాసం కల్గి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో సూచించిన మార్గదర్శకాల మేరకు ప్రాధాన్యత క్రమం చూపాలన్నారు. పేర్లు, ఇంటి నెంబర్లు, డాక్యుమెంట్ల నమోదులో స్పెల్లింగ్ తప్పులు దొర్లకుండా ఖచ్చితమైన డాటా పొందుపర్చాలన్నారు. ఏ ఏ ఆధారాలు తనిఖీ చేయాలో, ఏవి పొందుపర్చాలో పూర్తి అవగాహన ఉండాలన్నారు. దరఖాస్తుదారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి, ఏ ఏ వివరాలు, ఆధారాలు సిద్ధంగా ఉంచుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ పంచాయతీ, వార్డు కార్యాలయాల్లో ఇట్టి ఫ్లెక్సీలు ప్రదర్శించాలన్నారు. ముందస్తుగా రోజువారి, వారం వారి షెడ్యూల్ రూపొందించి, విస్తృత ప్రచారం చేయాలని ప్రజల్లో షెడ్యూల్ చేరుకునేలా చూడాలని అన్నారు. ప్రతి రోజు కనీసం 30 దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకోవాలని, ఈ దిశగా లక్ష్య సాధనకు కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నెట్ వర్క్ బాగా ఉన్న సర్వీస్ ప్రొవైడర్ ను ఎంచుకొని, నెట్ వర్క్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్ష్యాలను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. శిక్షణ పొందిన మండల అధికారులు, వెంటనే తమ తమ మండలాలకు చేరుకొని క్షేత్ర స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని, క్షేత్ర స్థాయి దరఖాస్తుల పరిశీలన శనివారం నుండే ప్రారంభం అవ్వాలని కలెక్టర్ తెలిపారు.శిక్షణ లో ఇడిఎం దుర్గాప్రసాద్, యాప్ ఇన్‌స్టలేషన్, యాప్ ఉపయోగ విధానం, లైవ్ ఉదాహరణలతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, ఎల్. రాజేందర్, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవోలు, అధికారులు పాల్గొన్నారు.




## గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 పరీక్షా కేంద్రాల ఏర్పాటు.. కలెక్టర్
- ఈ నెల 9 నుండి హాల్ టికెట్ల డౌన్లోడ్ చేసుకోవాలి.. కలెక్టర్
- ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలు.. కలెక్టర్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఈ నెల 15, 16 తేదీల్లో జరగబోయే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పరీక్షలు ఈ నెల 15, 16 తేదీల్లో ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు రెండు సెషన్లుగా వుంటాయని ఆయన తెలిపారు.అభ్యర్థులు పరీక్షల హాల్ టికెట్లు ఈ నెల 9 నుండి డౌన్లోడ్ కు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం సెషన్ పరీక్షకు, పరీక్షా కేంద్రం గేట్ ను ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారని, గేటు మూసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించరని కలెక్టర్ అన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి లొకేషన్ చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైజెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని కలెక్టర్ అన్నారు. డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లో ఫోటో స్పష్టంగా లేకున్న, సరిగా కన్పించకున్న అభ్యర్థులు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివరిసారి చదివిన కళాశాల ప్రిన్సిపాల్ తో అటెస్ట్ చేయించి, పరీక్షా కేంద్ర ఇన్విజిలేటర్ కి అందజేయాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులు అర్హత గల స్క్రైబ్ ను/ కాంపెంసేటరి సమయాన్ని సదరం ధ్రువీకరణ/అపెండిక్స్3 తో పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ కు సుమర్పించాలన్నారు.అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించిన సూచనలను విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.



## టెక్స్ టైల్ పార్కు భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల పంపిణీ

- ప్రతి పేద వాడికి విద్య,వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- `మంత్రి శ్రీధర్ బాబు

**వరంగల్ /గీసుగొండ,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మెరుగైన విద్యా, వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. గీసుగొండ మండలంలోని టెక్స్టైల్ పార్కులో భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టెక్స్టైల్ పార్కు ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన భూ నిర్వాసితులకు ఏడు సంవత్సరాలు గడిచిన తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలని ఇస్తున్నామన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం మీరు ఆనాడు భూములు ఇచ్చారని, భూములు ఇచ్చిన వారికి మేలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ముఖ్యమంత్రి దృష్టికి, నా దృష్టికి తీసుకువచ్చాడని తెలిపారు. ఓ పక్క టెక్స్టైల్ పార్కు అభివృద్ధి చేస్తూనే, భూనిర్వాసితుల అభివృద్ధిపై దృష్టి సారించామన్నారు. భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం కలెక్టర్ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా మీ చేతుల మీదుగానే డ్రా పద్ధతిలో స్థలాలు ఇస్తున్నామన్నారు.

**ఇందిరమ్మ ఇల్లు పథకం**

విధివిధానాల్లో 74 గజాల ఇంటి స్థలం ఉంటేనే ఇల్లు మంజూరు అవుతుంది. కాబట్టి టెక్స్టైల్ పార్క్ భూనిర్వాసితులకు 50 గజాల ఇంటి స్థలం ఉన్నవారికి మరో 25 గజాలు కలిపి 75 గజాలు ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం సంతోష కరమైన విషయం అన్నారు. 2022లో వరదల కారణంగా ఇండస్ట్రీలు మునిగాయని ఆ సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత కరెంటు రూ. 500 కే గ్యాస్ పథకాలను అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని నూతన ఆర్థిక విధానాల ద్వారా గాడిలో పెడుతున్నామన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు మద్దతు ధర ఇస్తూనే రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు.ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వంపై విషపూరితమైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. టెక్స్టైల్ పార్కులో స్థానికులకు ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేదవారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నామని,మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ, ప్రణాళిక బద్ధంగా అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. టెక్స్టైల్ పార్కులో యంగ్ వన్ కంపెనీ మంత్రి శ్రీధర్ బాబు సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఎంపీ కవిత,కెఆర్ నాగరాజు,సిరిసిల్ల రాజయ్య, నిర్మల జగ్గారెడ్డి, బస్వరాజ్ సారయ్య, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

### బ్రాహ్మణ భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

వరంగల్ మహా నగర పాలక సంస్థ 15వ డివిజన్ గొర్రెకుంట లో సుమారు రూ.50 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రాహ్మణ భవనాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద, కమిషనర్ అశ్వినీ తానాజీ వాంకడే తదితరులు పాల్గొన్నారు.





## రేవంత్ రెడ్డి వెంట నడుస్తాం, ఏబిసిడి సాధిస్తాం

- ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

**జనగాం,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాదిగ సమాజం ఏబిసిడి వర్గీకరణ సాధిస్తుందని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి పేర్కొన్నారు. జనగామ పట్టణంలో జరిగిన మాదిగ అసెంబ్లీ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణ, 12 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సమాజం సంఘాలు పక్కనపెట్టి ముఖ్యమంత్రికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు తీర్పు అనుసరించి వర్గీకరణ అమలు చేస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించారని, దీనిని మాదిగల పట్ల ఆయన కమిట్మెంట్ గా భావించాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగల సంక్షేమం కోసం మాదిగ సమాజం ఏకతాటిపై రావాలని పిలుపు,ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల్లో వర్గీకరణ చేయాలని, ముఖ్యంగా జనసంఖ్య ఆధారంగా చర్యలు చేపట్టాలని సూచించారు.వర్గీకరణ విషయం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండటంతో, మాదిగల మద్దతు పూర్తిగా ముఖ్యమంత్రికి ఉండాలని పిడమర్తి రవి పిలుపునిచ్చారు. జనగామ జిల్లాలో జరిగిన ఈ కార్యక్రమానికి మైసా ఉపేందర్ మాదిగ, ఇరిగి సుధాకర్ మాదిగ, ఎనగందుల గణేష్ మాదిగ, పోలెపాక జితేందేర్ తదితరులు హాజరయ్యారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
ఆదివారం 08 –12–2024




# కల్యాణ్ బాబాయ్.. థ్యాంక్యూ సో మచ్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం "పుష్ప 2: ది రూల్". రీసెంట్ గా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద వసూళ్ళ వేటలో అస్సలు తగ్గేదేలే అంటూ దూసుకుపోతోంది. మొదటి రోజే ₹294 కోట్లు సాధించి, భారతీయ సినీ చరిత్రలోనే అత్యధిక కలెక్షన్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. రెండో రోజుల్లోనే ₹449 కోట్లు కలెక్ట్ చేసింది. ఇక మూడో రోజు వసూళ్లను కలుపుకొని అత్యంత వేగంగా ₹500 కోట్ల క్లబ్ లో చేరిన సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ నేపథ్యంలో మేకర్స్ శనివారం సాయంత్రం గ్రాండ్ గా సక్సెస్ మీట్ నిర్వహించారు.'పుష్ప 2' వైల్డ్ ఫైర్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ప్రెస్ మీట్ లో అల్లు అర్జున్ మాట్లాడుతూ.. ఈ సినిమాకి పనిచేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో టికెట్ రేట్లు పెంచుకోడానికి అనుమతి ఇచ్చిన రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు థ్యాంక్స్ చెప్పారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పడం అందరి దృష్టిని ఆకర్షించింది. "తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిగారు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగారికి కృతజ్ఞతలు. ఈ సినిమాకి సపోర్ట్ గా నిలిచిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి థ్యాంక్యూ సో మచ్. ఫిలిం ఇండస్ట్రీకి మీరు స్పెషల్ ప్రయారిటీలు ఇస్తూ ఎల్లప్పుడూ సపోర్ట్ గా ఉంటారు. టికెట్ రేట్ల మీద స్పెషల్ జీవో పాస్ చేయడానికి కారణమైన డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మనస్ఫూర్తిగా సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వ్యక్తిగతంగా చెప్పాలంటే కల్యాణ్ బాబాయ్ థ్యాంక్యూ సో మచ్. నిజంగా మీ నిర్ణయంతో మమ్మల్ని హత్తుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ గారికి కూడా ధన్యవాదాలు" అని బన్నీ అన్నారు.అల్లు అర్జున్ సభాముఖంగా పవన్ కళ్యాణ్ కి థ్యాంక్స్ చెప్పడం, ఆయన్ని బాబాయ్ అని సంబోధించడం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గత కొన్నాళ్లుగా బన్నీ ఫ్యాన్స్, పవన్ అభిమానుల మధ్య ఓ రేంజ్ లో ఫ్యాన్ వార్స్ నడుస్తున్న సంగతి తెలిసిందే. బన్నీ 'చెప్పను బ్రదర్' అని పవన్ పేరు చెప్పని సందర్భం నుంచి, ఎన్నికల్లో నంద్యాల పర్యటన వరకూ ఈ గొడవ నడుస్తూనే ఉంది. అప్పటి నుంచే మెగా, అల్లు ఫ్యామిలీల మధ్య విబేధాలు తారాస్థాయికి చేరుకున్నాయని, ఇరు వర్గాల మధ్య దూరం బాగా పెరిగిందని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు 'పుష్ప 2' సక్సెస్ మీట్ లో కళ్యాణ్ బాబాయ్ అంటూ ప్రేమగా పిలిచి అల్లు అర్జున్ అన్నిటికీ ఫుల్ స్టాప్ పెట్టాడనే అనుకోవాలి.

# రాజమౌళి థాంక్స్..





అల్లు అర్జున్, సుకుమార్ కలిసి చేసిన పుష్ప 2 గ్రాండ్ సక్సెస్ అయ్యింది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించిన ఈ సినిమా రిలీజైన మొదటి షో నుంచి బ్లాక్ బస్టర్ టాక్ తో దూసుకెళ్తుంది. సినిమా సూపర్ హిట్ అవ్వడంతో సక్సెస్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు మేకర్స్. ఈ ప్రెస్ మీట్ లో సుకుమార్ తన స్పీచ్ తో ఆకట్టుకున్నారు. ముందు నా కెరీర్ కు, సినిమాలకు సంబంధించి రాజమౌళి గారికి థాంక్స్ చెప్పాలని అన్నారు సుకుమార్. పుష్ప 1 హిందీలో రిలీజ్ చేయమన్నది ఆయనే. బన్నీని, నిర్మాతలని ఫోన్ చేసి ఒప్పించారు. ఆయనే పట్టుబట్టి రిలీజ్ చేయించారు. అందుకు రాజమౌళి గారు లవ్ యు.. ఆయన నాతో చెప్పిన మాట ఏంటంటే నువ్వు పాన్ ఇండియా రిలీజ్ చేస్తే అది పాన్ ఇండియా సినిమా చేయకపోతే అది తెలుగు సినిమా అన్నారు. సెపరేట్ పాన్ ఇండియా సినిమా ఏది లేదని ఆయన ఇచ్చిన ధైర్యం వల్లే ఇది జరిగిందని అన్నారు సుకుమార్.సినిమాకు వచ్చిన ఆడియన్ ను 3 గంటలు నా సినిమా ఎంటర్టైన్ చేయాలని అనుకుంటా.. దీనిలో బిజినెస్ యాంగిల్ ఉన్నా 3 గంటలు అన్ని మర్చిపోయి సినిమా చూడాలని అనుకుంటానని అన్నారు సుకుమార్. ఇక సినిమాకు ఫాహద్ ఫాజిల్ చాలా సపోర్ట్ చేశారు. ఇలా డైలాగ్ రాసి ఇస్తే అలా వెంటనే చేశారు. మమ్మల్ని ఎప్పుడూ ప్రోత్సహించారు. అలాంటి నటులతో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నా అన్నారు సుకుమార్. ఇక తనతో పనిచేసిన తన దర్శకత్వ శాఖలోని ఒక్కొక్కరి గురించి చెబుతూ సినిమాకు వారు చేసిన పాత్రను చెప్పారు సుకుమార్. ఇంతమంది సుకుమార్ లు కలిసి పుష్ప 2 కి పనిచేశారని అన్నారు. వీరిలో ఏ ఒక్కరు సినిమా తీసినా సరే అద్భుతంగా తీస్తారని.. మీరు కళ్లు మూసుకుని డైరెక్షన్ ఛాన్స్ ఇచ్చేయొచ్చని అన్నారు సుకుమార్. మేమంతా కలిస్తేనే సుకుమార్ ఇది నిజమని అన్నారు.సినిమా హిందీ వెర్షన్ లో వీరేందర్ సింగ్ షిఖావత్ చాలా హెల్ప్ చేశారని అందుకే హిందీ వెర్షన్ కు అతనికి రచన సహకారం అని వేశామని అన్నారు. హిందీ కాపీ అసలు తాను చూడకుండా రిలీజ్ చేశాం అది అతనిపై నా నమ్మకమని సుకుమార్ అన్నారు. ఇక సినిమాకు పనిచేసిన నవీన్ నూలి ఎడిటింగ్ పర్ఫెక్ట్ అని అందుకే అతను నంబర్ 1 గా ఉన్నారని అన్నారు. ఒకప్పుడు అమ్మ కాకినాడ వెళ్తానన్నా.. చెన్నై వెళ్తానన్న భయపడేది. ఇప్పుడు నా సినిమా వరల్డ్ వైడ్ గా ఇంత పెద్ద స్థాయిలో ఉందని అన్నారు సుకుమార్. సినిమా 3 ఏళ్లు తీసినా.. 6 ఏళ్లు తీసినా.. ఒక ప్రాణాన్ని ఇవ్వలేము.. ఆ ఇన్సిడెంట్ నా మనసు వికలమైంది. ఆ ఫ్యామిలీకి ఎప్పుడు తోడుగా ఉంటామని అన్నారు సుకుమార్.





# మళ్లీ అదే తడ'బ్యాటు'..

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో శుభారంభం చేసిన టీమ్ఇండియా.. రెండో టెస్టులో పేలవమైన బ్యాటింగ్‌తో ఓటమి దిశగా పయనిస్తోంది. అడిలైడ్ వేదికగా ఈ పింక్ బాల్ మ్యాచ్‌లో వరుసగా రెండో రోజూ ఆస్ట్రేలియానే ఆధిపత్యం చలాయించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఓవర్ నైట్ స్కోరు 86/1తో రెండో రోజు ఆటను ప్రారంభించిన కంగారులు 337 పరుగులకు ఆలౌటయ్యారు. ట్రావిస్ హెడ్ (140; 141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్స్‌లు) భారీ శతకం బాదాడు. జస్‌ప్రీత్ బుమ్రా 4, సిరాజ్ 4, నితీశ్, అశ్విన్ చెరో వికెట్ పడగొట్టారు. ఈ క్రమంలోనే తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 157 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన టీమ్ఇండియా  తొలి ఇన్నింగ్స్ మాదిరిగానే తడబడుతోంది. యశస్వి జైస్వాల్ (24), శుభ్‌మన్ గిల్ (28) పరుగులు చేయగా.. కేఎల్ రాహుల్ (7), విరాట్ కోహ్లీ (11), రోహిత్ శర్మ (6) తీవ్ర నిరాశపర్చారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమ్ఇండియా 128/5 స్కోరుతో పీకల్లోతు కష్టాల్లో ఉంది. రిషభ్ పంత్ (28* బ్యాటింగ్), నితీశ్ రెడ్డి (15* బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. భారత్ 29 ఇంకా పరుగుల వెనుకంజలో ఉంది. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ 2, పాట్ కమిన్స్ 2, మిచెల్ స్టార్క్ ఒక వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో టీమ్ఇంండియా విజయం సాధించాలంటే అద్భుతమే జరగాలి. పంత్, నితీశ్‌పైనే భారత్ ఆశలు పెట్టుకుంది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా 180కే కుప్పకూలిన సంగతి తెలిసిందే.ఆరంభం నుంచే..రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత్‌కు శుభారంభం దక్కలేదు. కమిన్స్ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో కేఎల్ రాహుల్ షాట్ ఆడబోయి వికెట్‌కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. కాసేపు గిల్‌తో కలిసి =యశస్వి జైస్వాల్ జాగ్రత్తగా ఆడాడు. అప్పుడప్పుడు బౌండరీలు బాది టచ్‌లో కనిపించిన జైస్వాల్‌ను, తర్వాత వచ్చిన కోహ్లీని స్కాట్ బోలాండ్ స్వల్ప వ్యవధిలో వెనక్కి పంపాడు. వీరిద్దరూ వికెట్‌కీపర్ అలెక్స్ కేరీకి క్యాచ్ ఇచ్చారు. కాసేపటికే మిచెల్ స్టార్క్ వేసిన బంతిని సరిగ్గా అంచనా వేయలేక క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆరో స్థానంలో వచ్చిన రోహిత్ శర్మ సెకండ్ ఇన్నింగ్స్‌లో నిరాశపర్చాడు. అతడు కమిన్స్ బౌలింగ్‌లో బంతి వికెట్లకు తాకదని వదిలేయగా.. అది ఆఫ్ స్టంప్ టాప్‌లో తగిలింది. దీంతో భారత్ 105 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది.



# ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్.. వరుసగా ఏడో గేమ్ డ్రా..

ప్రతిష్ఠాత్మక ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ )లో డ్రాల పర్వం కొనసాగుతోంది. భారత యువ సంచలనం దొమ్మరాజు గుకేశ్  డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్  మధ్య జరుగుతున్న ఈ పోరులో వరుసగా ఏడోది, మొత్తంగా ఎనిమిదో గేమ్ డ్రాగా ముగిసింది. శనివారం పదో రౌండ్లో ఈ ఆటగాళ్లు పాయింట్ పంచుకున్నారు. మరో నాలుగు గేమ్‌లు మిగిలి ఉన్న ఈ పోటీల్లో ప్రస్తుతం గుకేశ్, లిరెన్ చెరో 5 పాయింట్లతో సమానంగా ఉన్నారు.  పదో రౌండ్‌లో 18 ఏళ్ల గుకేశ్ నల్లపావులతో ఆడగా.. 32 ఏళ్ల లిరెన్ తెల్లపావులతో ఆడాడు. 34 ఎత్తులు పూర్తయిన తర్వాత ఆటగాళ్లిద్దరూ డ్రాకు అంగీకరించారు.

14 రౌండ్లు ఉండే ఈ ప్రపంచ మ్యాచ్‌లో తొలుత 7.5 పాయింట్లు సాధించిన ఆటగాడు విజేతగా నిలుస్తాడు. 14 రౌండ్లు పూర్తయ్యేసరికి ఇద్దరు ఆటగాళ్లు సమానంగా ఉంటే విజేతను నిర్ణయించేందుకు టైబ్రేక్ నిర్వహిస్తారు. ఈ ప్రపంచ మ్యాచ్‌లో తొలి మ్యాచ్‌లో లిరెన్ విజయం సాధించగా.. రెండో గేమ్ డ్రాగా ముగిసింది. గుకేశ్ మూడో గేమ్‌లో గెలుపొంది లిరెన్‌ను సమం చేశాడు. తర్వాత జరిగిన గేమ్‌లు హోరాహోరీగా సాగినా చివరకు డ్రాగా ముగిశాయి. ఆదివారం 11వ రౌండ్ జరగనుంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in